# మానిని

**శ్రీ సానం రఘునాథరావు**

'అనుమానము, ఒకవిధమైన వ్యాధి. వ్యాధికైనా ఔషధముంటుంది, కాని 'అనుమానము'నకు ఔషధము లేదు. దీనికి గురిఅయిన 'మానవుడు' మనుషత్వాన్ని మరచిపోతాడు. ఈ పాడు 'అనుమానము' వల్ల యెన్నో పండులాంటి సంసారాలు పాడయిపోయాయి.

అనుమానముచే అంధుడై అర్ధాంగి ఆత్మహత్యకు కారకుడయ్యాడు, మన కథానాయకుడు గోపాలరావు.

ధనాశాపరుడగు తండ్రి, మాతృహృదయము లేని సవతితల్లి 'సుగుణ'ను ఓ వృద్ధునకిచ్చి పెళ్లి జేసారు.

'సుగుణ' పాతికేళ్ల పడుచు. చక్కని సౌందర్యము, చెంచెల నేత్రములు, సన్నని నడుం, నాజూకు చేతులు-అందాలు ఆమె పుట్టుకతోనే అల్లుకొని వచ్చాయి.

ఆమె భర్త గోపాలరావు గొప్ప ధనవంతుడు. యాభైయేళ్ల వయస్సు, చామనఛాయ, వట్టి అనుమానాల మనిషి.

తన ప్రేమసామ్రాజ్యాన్ని యేలతగ్గ భర్త లభించకున్నా, పతిపదాంబుజ సేవయే పరమతపమని యెంతో భక్తిగా తిరిగేది సుగుణ.

ఎంత భక్తిగా తిరిగినా ఆమెనెప్పుడు అనుమానిస్తుంటేవాడు గోపాలరావు.

గోపాలరావు సోదరుడగు సుందరం 'దీపావళి' శెలవుల్లో యింటికొచ్చాడు.

సుందరం నవయువకుడు. పట్నంలో బి. ఎ. చదువుతున్నాడు. కొత్త ఇంగ్లీషు రాగానే నాయంతటి సభ్యతాపరుడీ ప్రపంచములో లేదని విర్రవీగే స్వభావము మాత్రంకాదు సుందరానిది. పెద్దలయందు భక్తి, చిన్నలయందు దయ, సద్గుణాలన్ని అతనిలో మూర్తీభవించినవి.

అతని భక్తిభావమును చూచి, సుగుణ అతన్ని సోదరునికన్నా యెక్కువ ప్రేమించేది. సద్గుణ స్వభావముగల సుందరం ఆమెను సోదరిగా భావించి పూజించేవాడు.

గోపాలరావు వీండ్ల పవిత్ర సోదర ప్రేమను వేరేవిధంగా వూహించుకొని, వాళ్ళ నడవడిని అనుమానించటం మొదలెట్టాడు. సుగుణను పిలచి, 'సుందరం'తో కలసి 'సినిమా'కు గాని 'షికారు'కు గాని వెళ్లవద్దన్నాడు.

కారణం లేకుండానే, యెందుకండి? అంది సుగుణ.

ఎందుకా? పంతులుగారు పడచు భార్యను యేలలేక వయస్సుతమ్మునకు వొప్పగించాడని 'లోకం' మంతా లోలోన నవ్వుకుంటుంది. వూళ్లో తలెత్తుకొని తిరగలేకపోతున్నాను. నా పరువు తీయించుకోడానికేనా? నిన్ను పెళ్లాడింది. అన్నాడు గోపాలరావు కోపంతో.

మీ కిష్టములేకుంటే వెళ్లనంది, సుగుణ ముక్తసరిగా.

అరనిముషమైనా ఆనందహీనంగా వుండని సుగుణ భర్త పెట్టిన నిర్భంధమువల్ల పూర్తిగా మారిపోయింది.

పతి ఆజ్ఞ మీరుట పాపమనుకుంది.

సుందరం ఆమెలో ఓ క్రొత్త మార్పును కనిపెట్టాడు. బహుశః వంట్లో సుస్తీగావుందేమోనని వూహించుకున్నాడు.

ఒక రోజు సుగుణ గదిలోకి వెళ్ళి వదినా! నీ వంట్లో బాగులేదు కాబోలు, సినిమాకైనా వెళదాము కాస్త మనోవికారము దూరమవుతుంది అన్నాడు.

'నా వంట్లో జబ్బుగావుంది, సేనివ్వాళ రాలేనని అబద్ధమాడింది, సుగుణ వదినా! మీ రెండుకో

యీలా మారిపోయారు. నావల్ల యేదో అపరాధం జరిగినట్లుంది. లేని తీరుకు నా కోరిక నెప్పుడు నిరాకరించరు, అన్నాడు సుందరం చిన్నబోయిన ముఖంతో.

సుగుణ అతని ముఖములోకి చూసింది. ఎప్పుడు కళకళలాడే కాంతి, పువ్వులమాదిరి విషాద రూపాన్ని దాల్చుట కనుపించింది. తాను వెళ్లకుంటె అతని హృదయమెక్కడ నొచ్చుతుందోనని దిగులుపడి 'సుందరం' అంది ప్రేమగా —

ఆలయములో భగవంతుని విగ్రహాన్ని భక్తిపూర్వకంగా వేడుకుంటున్న భక్తునిమాదిరి నిలుచున్నాడు సుందరం.

అతని సాహసస్వభావమును చూచి, ఆమె కరుణామయ హృదయము కరగి కాలవలై పోయింది. తన భర్త పెట్టిన నిర్బంధమువల్ల 'సుందరం' మనస్సునకు బాధ కలిగించినందుకు దుఃఖించింది. 'సుందరం! నేను తప్పకుండా సినిమాకు వొస్తా, నీ సోదరి యెన్నడైనా నీ కోరికను నిరాకరించిందా? అంది.

సుందరం ఆనందానికి అంతులేక పోయింది. అతని ప్రతి అవయవంలోనూ, తాండవిస్తున్న ఆనందం మైమరపింపజేసింది.

వీరిరువురినీ చూచిన వృద్ధుడు సుగుణా అంటూ కేక వేసాడు.

భర్త వట్టి అనుమానాల మనిషని బాగా తెలిసున్న సుగుణ పిలువగానే జంకుతూ గదిలోకి వెళ్లింది.

'పిల్లి' కళ్లు మూసుకొని పాలుత్రాగుతూ నన్నెవరు చూస్తూలేరనుకుంటుంది. 'వ్యభిచారం' యెన్నిరోజులు దాగుతుందనుకున్నావ్? నేను వృద్ధుడనని నా కళ్లుమూసి, నా తమ్ముడితో కాపరం చెయ్యడానికి సిగ్గుండేచాలు, అన్నాడు గోపాలరావు పట్టరాని ఆవేశముతో.

మీరు అనుమానపడ్డారు. నేనేలాంటి పాప కార్యం చెయ్యలేదు. నామాట నమ్మండి అంది సుగుణ భరించలేని బాధతో.

చాలించు నీ శ్రీరంగనీతులు, నీలాంటి 'వ్యభిచారిణి'కి నా పవిత్రకుటుంబములో స్థానములేదు, వెళ్లు నా కళ్ళముందరినుండి అంటూ ఆ పవిత్రశీలను గదిలోనుండి గెంటివేసాడు, అనుమానమువల్ల అంధుడైన గోపాలరావు.

భర్త నోటినుండి 'వ్యభిచారిణి' అనే శబ్దం వెలువడగానే సుగుణపై పెద్ద పిడుగు పడినట్లయినది. ఆమె పవిత్ర హృదయ మీ అపనిందను భరించలేకపోయింది.

భర్తచే నిందింపబడి బ్రతుకుటకన్నా, 'ఆత్మబలి' అతి వృత్తమసాధనమనుకుంది. పెరట్లోనున్న పెద్ద బావిలో దూకింది!

గంగాదేవి తన పవిత్ర కౌగిటిలో స్థానమిచ్చిందా సుశీలను. అభిమానముగల 'అబల' అంతకన్నా యేంచేస్తుంది చెప్పండి?


మదనకామేశ్వర లేహ్యము




బలవర్ధకమయినది. మేహము నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి, మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని కలిగించుటలో అప్రతిహతమయినది.

2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 2-0-0

రోజాపుష్ప లేహ్యము

మధురమయినది. మలబద్ధకమును ఖండించుటలో అమోఘమైనది. అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి, మొదలగు వాటిని హరించి కాలవిరేచనమును చక్కగా కలిగించును.

15 తు॥ డబ్బీ రు. 1-0-0 వి. పి. చార్జి ప్రత్యేకము.

అన్ని ఔషధముల క్యాట్లాగు ఉచితం.

పి. సి. ఎ. అండు కంపెనీ,

ఆయుర్వేదసమాజం-పెరిదేపి, నెల్లూరుజిల్లా.